TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 1 | సంచిక : 28 | 20- 4 - 2024 శనివారం | పేజీలు : 6 | వెల.4/-

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440




RNI: TELTEL12349

మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# యథేచ్ఛగా నీటి చౌర్యం

- టెయిల్‌పాండ్ నుంచి కృష్ణాడెల్టాకు 4 టీఎంసీలు తరలించుకుపోయిన ఆంధ్రా అధికారులు
- ప్రాజెక్టులో మిగిలింది 2.9 టీఎంసీల నీరే
- కేసీఆర్ హయాంలో చుక్కనీరూ పోలే
- మిషన్ భగీరథకు పొంచి ఉన్న నీటి కొరత



**దామరచర్ల, ఏప్రిల్ 19:** నాగార్జునసాగర్ ప్రాజెక్టు దిగువన నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం చిట్యాల వద్ద నిర్మించిన టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్ నుంచి నాలుగు టీఎంసీల నీటిని ఆంధ్రా అధికారులు తరలించుకుపోయారు. ఈ నెల 15 నుంచి వరుసగా మూడు రోజుల పాటు టెయిల్‌పాండ్ నుంచి దిగువన ఉన్న పులిచింతల ప్రాజెక్ట్‌కు నీటిని విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తాగునీటి కోసమే నీటిని విడుదల చేసినట్టు అధికారులు చెప్తున్నారు. ఇప్పటికే సాగర్ కుడికాల్వ ద్వారా మూడుసార్లు నీటిని విడుదల చేసిన ఆంధ్రా అధికారులు ప్రస్తుతం టెయిల్‌పాండ్ నుంచీ నీటిని విడుదల చేసుకున్నారు.

## నీటి నిల్వకే టెయిల్‌పాండ్

నాగార్జున సాగర్‌లో విద్యుదుత్పత్తి కోసం వాడిన నీరు దిగువకు పోకుండా నిల్వ చేసేందుకు డ్యాం నుంచి 21 కిలోమీటర్ల దూరంలో చిట్యాల వద్ద కృష్ణానదిపై టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్ నిర్మించారు. సాగర్‌లో విద్యుదుత్పత్తి ద్వారా విడుదలైన నీటిని ప్రాజెక్టులో నిల్వచేసి రివర్స్ టర్బైన్ల ద్వారా తిరిగి సాగర్ జలాశయంలోకి పంపిస్తున్నారు. ఈ ఏడాది సాగర్‌లో తగినంత నీరులేక పోవడంతో జలవిద్యుదుత్పత్తిని నిలిపివేశారు. సాగర్ ప్రాజెక్ట్ దిగువ నుంచి టెయిల్‌పాండ్ వరకు 21 కిలోమీటర్ల మేర నిత్యం 7 టీఎంసీల నీరు నిల్వ ఉండేది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఎన్నడూ ఈ నీటిని విడుదల చేయలేదు. సాగర్‌కు వరద నీరు అధికంగా వచ్చినప్పుడు మాత్రమే నీటిని దిగువకు వదిలేవారు.

## నీటి కేటాయింపులు ఇలా

కృష్ణాబేసిన్‌లో తీవ్ర నీటిఎద్దడి నెలకొన్న క్రమంలో కేఆర్ఎంబీ ఆధ్వర్యంలో ఇటీవల ఏపీ, తెలంగాణ ఈఎన్‌సీలు సమావేశమయ్యారు. నాగార్జునసాగర్ జలాశయంలో 500 అడుగులకు పైన ఉన్న 14 టీఎంసీల నీటిని తాగునీటి కోసం వాడుకోవాలని, ఇందులో తెలంగాణకు 8.5 టీఎంసీలు, ఆంధ్రాకు 5.5 టీఎంసీలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కేఆర్ఎంబీ కేటాయింపుల మేరకే టెయిల్‌పాండ్‌లోని నీటిని వాడుకున్నట్టు ఆంధ్రా అధికారులు చెప్తున్నారు. సాగర్ జలాశయంలోని 14 టీఎంసీల నీటి విషయంలోనే పంపకాలు జరిగినప్పుడు దిగువన టెయిల్‌పాండ్‌లో నిల్వ ఉన్న నీటికి ఈ కేటాయింపులు ఎలా వర్తిస్తాయని తెలంగాణవాదులు ప్రశ్నిస్తున్నారు.

## మిషన్ భగీరథకు నీటిగండం

టెయిల్‌పాండ్ బ్యాక్ వాటర్ వద్ద తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ ప్రాజెక్ట్ మెయిన్ పంప్‌హౌస్‌ను నిర్మించింది. ఇక్కడి నుంచి నీటిని తీసుకొని శుద్ధిచేసి నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ, హుజూర్‌నగర్, కోదాడ, సూర్యాపేట నియోజక వర్గాల్లోని 510 గ్రామాల్లోని ప్రతి ఇంటికీ తాగునీటిని అందిస్తున్నది. ప్రస్తుతం ఆంధ్రా అధికారులు టెయిల్‌పాండ్ జలాశయం నుంచి 4 టీఎంసీల నీటిని తరలించుకు పోవడం వల్ల ప్రాజెక్టులో 2.9 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఆంధ్రా అధికారులు మరోమారు ప్రాజెక్ట్ నుంచి నీటిని తరలించుకుపోతే మిషన్ భగీరథకు ఇబ్బందులు తప్పవు.

# టచ్ చేసి చూడు మసి కావాల్సిందే

- కేసీఆర్‌కు రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్
- పాలమూరుకు కేసీఆర్ చేసింది సున్నా
- ప్రభుత్వం ఇచ్చినా.. యూనివర్సిటీని ఏర్పాటు చేయలేదు
- ఆ పార్టీకి ఎందుకు ఓటేయ్యాలని ప్రశ్న



కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై చేయి వేస్తే మాడి మసై పోతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కేసీఆర్ మాట్లాడుతూ, తమతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చేసిన కామెంట్‌పై స్పందించారు. ఇక్కడ కాపలా ఉన్నది తానేనని. తమ ఎమ్మెల్యేలను ముట్టుకుంటే మాడి మసైపోతారని హెచ్చరించారు. మహబూబ్‌నగర్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి నామినేషన్ ర్యాలీ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాష్ట్రం వచ్చాక పాలమూరుకు కేసీఆర్ చేసింది ఏమిటని ప్రశ్నించారు. పాలమూరుకు కాంగ్రెస్ ప్రభుత్వం వర్సిటీ ఇస్తే.. కేసీఆర్ నిర్మించారా? అని నిలదీశారు. ఏం చేశారని పాలమూరు ప్రజలు బీఆర్ఎస్‌కు ఓటేయాలన్నారు. పార్లమెంట్‌లో నిద్రపోవడానికి బీఆర్ఎస్‌కు ఓటు వేయాలా అన్నారు. కారు రిపేర్‌కు వెళ్లిందని కేటీఆర్ అన్నారని.. 2009లో కేసీఆర్‌ను కరీంనగర్ ప్రజలు తరిమికొట్టారన్నారు. కారు షెడ్డు నుంచి బయటకు రాదని, అది పూర్తిగా పాడైపోయిందన్నాని వ్యాఖ్యానించారు.

# 22 నుంచి కేసీఆర్ బస్సు యాత్ర

షెడ్యూల్ ఖరారు



లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 22 నుంచి మే 10 వరకు ఈ బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారైంది. ఈ బస్సు యాత్రతో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్లే యోచనలో ఉన్నారు. అలాగే కాంగ్రెస్, బీజేపీ వైఫల్యాలను ఎత్తిచూపనున్నారు. ప్రస్తుతం ఈ యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.

# మా ప్రభుత్వం వచ్చాకే అయోధ్య రామ మందిరం కట్టాం

రాజ్‌నాథ్‌సింగ్



బీజేపీ ప్రభుత్వం వచ్చాకే అయోధ్య రామ మందిరం కట్టామని, రామ రాజ్యం వచ్చిందని కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ పేర్కొన్నారు. కిషన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ కిషన్ రెడ్డి ఎంపీ అయ్యాక సికింద్రాబాద్ ఎలా డెవలప్మెంట్ అయ్యిందో చూస్తున్నామని తెలిపాడు.



# ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు..

**కరీంనగర్ :** యాసంగి వరి కోతలు, ధాన్యం కొనుగోళ్లు ఇప్పుడిప్పుడే ఊపందుకుంటున్నాయి. గడిచిన నాలుగైదు రోజులుగా కోతలు ముమ్మరం కావడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం ఎక్కువగా వస్తున్నది. రైతులు పండించిన ధాన్యాన్ని అంతటిని కొనుగోలు చేయడానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు పూర్తిచేసింది. గతంలో మాదిరిగానే ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 341 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యం అమ్ముకోవడంలో రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని నిర్ణయించారు. ఈ కేంద్రాలన్నిటినీ ఇప్పటికే ప్రారంభించగా ఇప్పుడిప్పుడే కోతలు ముమ్మరం కావడంతో ఇప్పటి వరకు కేవలం 203 కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. కేంద్రాలకు వరి ధాన్యం వచ్చిన వెంటనే మిగతా అన్ని కేంద్రాల్లో కూడా కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ యాసంగిలో 2.50 లక్షల ఎకరాల వరిసాగు చేయగా 6.33,943 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. ఇందులో 2,51,099 మెట్రిక్ టన్నుల ధాన్యం విత్తనపంట కావడంతో ఆ ధాన్యాన్ని ఆయా కంపెనీలే కొనుగోలు చేస్తాయి. ప్రధానంగా హుజురాబాద్ రెవెన్యూ డివిజన్‌లో రైతులు విత్తన పంటను ఎక్కువగా సాగు చేశారు. మరో 2,307 మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు స్వంత అవసరాలకు తమ వద్దే ఉంచుకుంటారని, సుమారు 30,500 మె.ట. ధాన్యాన్ని మిల్లర్లు కొనుగోలు చేస్తారని అంచనా వేశారు. ఈ ధాన్యం పోను 3,50,000 టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని భావించి వాటిని ఖరీదు చేయడానికి ఏర్పాట్లు చేశారు.

- జిల్లా వ్యాప్తంగా 341 కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటి వరకు కొనుగోలు చేసింది 14,376 మెట్రిక్ టన్నులు

# షర్మిలకు ఈసీ నోటీసులు



కాంగ్రెస్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలకు ఈసీ నోటీసులు జారీ చేసింది. వైసీపీ నేతలు మల్లాది విష్ణు, అవినాష్ రెడ్డితో పాటు వివేకా కేసులో అప్రూవర్‌గా ఉన్న దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాజాగా ఆమెకు నోటీసులు పంపారు. కడప లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన వైఎస్ షర్మిల.. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యకేసులో వైఎస్ అవినాష్ తదితరుల పాత్ర ఉందంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో వివేకా కేసు పదే పదే ప్రస్తావనకు వస్తోంది. వివేకా కేసుపై వ్యాఖ్యానించవద్దని కడప కోర్టు ఇప్పటికే ఆమెను ఆదేశించింది.

## రాగల మూడు రోజులపాటు వర్షాలు..




హైదరాబాద్, : రాగల మూడు రోజులపాటు కొన్ని జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు మెరుపులతో పాటు–గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో పలు జిల్లాల్లో వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. శనివారం ఆదిలాబాద్, కొమరంభీం ఆసీఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగామ, సిద్దిపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, నారాయణపేట జిల్లాల్లో వడగాల్పులతోపాటు అక్కడడక్కడా వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ నెల 21న భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

## ఓటేసిన పొట్టి మహిళ

- దేశంలోనే అత్యంత పొట్టి మహిళగా జ్యోతి ఆమ్గే గుర్తింపు
- నాగపూర్ పోలింగ్ కేంద్రంలో ఓటింగ్



లోక్‌సభ తొలిదశ ఎన్నికల పోలింగ్ రోజున ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళ జ్యోతి ఆమ్గే తన ఓటు హక్కును వినియోగించుకుంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లోని ఒక పోలింగ్ కేంద్రానికి కుటుంబ సమేతంగా వచ్చిన జ్యోతి అందరితోపాటు క్యూలైన్‌లో నిల్చుని ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ఓటు వేయాలని, అది మన విధి అని విజ్ఞప్తి చేశారు. దేశ పౌరులుగా అది మన బాధ్యత అని చెప్పారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులంతా ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. తాను చదువుకున్న స్కూల్‌లోనే ఓటు వేశానన్నారు.

## అలవోకగా కొండలపై మెట్లెక్కుతూ...

### పశ్చిమలో సుజనా చౌదరి ప్రచార హోరు



విజయవాడ పశ్చిమ నియోజకవర్గ కూటమి బీజేపీ అభ్యర్థి యలమంచిలి సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) తన ఎన్నికల ప్రచారాన్ని వినూత్నంగా కొనసాగిస్తున్నారు. ఎక్కడో ఢిల్లీలో ఉండే సుజనాచౌదరి సామాన్య ప్రజలను సరైన రీతిలో పలకరించగలరా..అనే ప్రచారానికి భిన్నంగా నియోజకవర్గంలో సుజనా ప్రచారం సాగుతోంది. పేద వర్గాల ప్రజలను ఆత్మీయంగా ఆయన పలకరిస్తున్నారు. ప్రజల్లో ఉండే అనుమానాలు అన్నీ సుజనా వ్యవహారశైలితో పటాపంచలయ్యాయి. తొలిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చిన తాను ఎపుడు ఇలాగే ఉంటానని ప్రజలతో సుజనా చెబుతున్నారు. కొందరు రాజకీయ నాయకుల ప్రసంగాల తీరుకు భిన్నంగా ఆయన ప్రసంగాలు హుందాగా ఉంటున్నాయి. ప్రత్యర్థులను కించపరిచేలా సుజనా మాట్లాడకుండా, పరుష పదజాలాన్ని ఉపయోగించడం లేదు. తాను ప్రజలకు ఏం చేయబోయేది స్పష్టంగా ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు అది కూడా సమస్యను ఆకళింపు చేసుకున్న తర్వాతనే తన నిర్ణయాన్ని చెబుతున్నారు. నియోజక వర్గంలో కొండ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా నివాసాలు ఉంటున్నందున కొండల శిఖర ప్రదేశాల్లోని ప్రజలతో కూడా ఆత్మీయంగా పలకరింపులు చేస్తున్నారు. ఇన్ని ఎన్నికలు జరిగినా ఇలా కొండ చివరి వరకు వచ్చిన నాయకుడు సుజనా మాత్రమేనని స్థానికులు అంటున్నారు. మొత్తంగా ప్రజల ఆదరణతో సుజనా విజయం ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్నాయని కూటమి శ్రేణులు ధీమాగా చెబుతున్నాయి.

## ఫారెస్ట్‌లో ఫైర్!



- ఆదిలాబాద్ అడవుల్లో కార్చిచ్చు
- బూడిదవుతున్న అటవీ సంపద
- ప్రాణాలు వదులుతున్న వన్యప్రాణులు
- ఆదిలాబాద్, ఇచ్చోడ డివిజన్‌లో ప్రమాదాలు
- నిర్లక్ష్యం వీడని అటవీశాఖ అధికారులు

**అందాలకు నెలవైన పచ్చని అడవులు మంటల్లో బుగ్గి అవుతున్నాయి. చిన్నపాటి నిప్ప రవ్వ ఎండిన ఆకులను రగిలించి.. మంటలు పుట్టిస్తోంది. దీంతో గాలి వాలుకు ఆ అగ్గిరవ్వలు అడవిని భగ్గుమనిపిస్తున్నాయి. ఆదిలాబాద్ అడవులను కార్చిచ్చు కమ్మేస్తోంది. అకస్మాత్తుగా మంటలు ఎగిసిపడుతున్నాయి. అసలే వేసవి ఆపై దట్టంగా ఆకురాలి ఉండడంతో నిప్పకు తోడవుతున్నాయి. భగభగ మండుతున్న ఎండలకు తోడు చెలరేగుతున్న మంటలకు విలువైన అటవీ సంపద బుగ్గిపాలు అవుతోంది. మంటల్లో పడి వన్యప్రాణులు చనిపోతున్నాయి. అడవుల్లో కళ్లెదుటే అగ్ని ప్రమాదాలు సంభవిస్తున్నా అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.**

## పట్టించుకోని అటవీశాఖ

ఉమ్మడి ఆదిలాబాద్

పచ్చని అడవుల్లో కార్చిచ్చు రేగుతోంది. ఆకతాయితనమో.. కావాలనే చేస్తున్నారో కానీ, అడవుల్లో నిప్పు రవ్వలు మంటలు పుట్టిస్తున్నాయి. ఇది ఇటు విలువైన అటవీ సంపదను.. అటు వన్యప్రాణులకు పెనుముప్పుగా మారుతోంది. ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని ఆదిలాబాద్, ఇచ్చోడ డిఆవిజన్ పరిధిలో మరోవైపు జన్నారం వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతాల్లో ప్రతినిత్యం మంటలు చెలరేగి విలువైన అటవీ సంపద కాలి బూడిదవుతోంది. కిలోమీటర్ల కొద్దీ వ్యాపిస్తున్న కార్చిచ్చులో వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోతున్నాయి. జన్నారం కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోనూ రహదారి వెంట అటవీ ప్రాంతంలో ప్రతిరోజు మంటలు వ్యాపిస్తున్నాయి. ఈ వేసవిలోనే ఆదిలాబాద్, మావల, గుడిహత్నూర్, ఇచ్చోడ నేరడిగొండ, బోత్, నిర్మల్ అటవీ రేంజ్ పరిధిలో కార్చిచ్చు అలజడి రేపుతోంది..

### వన్యప్రాణులు విలవిల

నాలుగు లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో ఆదిలాబాద్ జిల్లా అటవీ ప్రాంతం ఉంది. అడవుల్లో జింకలు, కుందేళ్ళు, నెమళ్ళు, నీలుగాయిలు, అడవి పందులతో పాటు ఇతర జంతువులకు ఈ వేసవిలో ముప్పు వాటిల్లుతోంది. అడవుల్లో రాజుకుంటున్న కార్చిచ్చు రెండు మూడు కిలోమీటర్ల వరకు వ్యాపిస్తాయి. రాత్రి వేళల్లో ఒక్కోసారి 10 కిలోమీటర్ల మేర అడవులు మంటలతో కాలిపోతున్నాయి. ఈ కార్చిచ్చు వణ్య ప్రాణుల మనుగడకు ముప్ప కలిగిస్తోంది.

### చింతగూడ, దంపుర్ అడవుల్లో..

రెండు రోజులుగా ఆదిలాబాద్ అటవీ డివిజన్ పరిధిలోని ఇచ్చోడ గుడిహత్నూర్ రేంజ్ పరిసర ప్రాంతాల్లోని చింత గూఢ, దంపూర్, ధరమడుగు అటవీ ప్రాంతాల్లో 8 కిలోమీటర్ల మేర దట్టమైన అడవుల్లో మంటలు వ్యాపించాయి. బుధవారం అర్ధరాత్రి వరకు దారి పొడవునా మంటలు చెలరేగుతూనే ఉన్నాయి. విలువైన టేకు చెట్లు కాలి బూడిదయ్యాయి. వంట చెరుకు కోసం అడవికి వెళ్లి కట్టెలు తెచ్చుకునే సామాన్య పేదలపై కేసులు నమోదు చేసే అధికారులు, అటవీ సిబ్బంది వేసవిలో అడవుల కార్చిచ్చుపై నియంత్రణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది.

### జాగ్రత్త పడని అటవీశాఖ

రాలిన ఆకులను ప్రత్యేక యంత్రాలతో ఫైర్ లైన్స్ (బాటలు) ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కాల్చివేయాల్సిన అటవీ సిబ్బంది ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం లేదు. వేసవిలోనే మానవ తప్పిదాలతో లేదా అగ్గి రాజుకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. వీటిపై స్పందించి చర్యలు తీసుకోకపోతే అటవీ సంపద కనుమరుగయ్యే అవకాశం ఉంది.

### కార్చిచ్చుపై చర్యలు తీసుకుంటాం

ఆదిలాబాద్ జిల్లాలో ఈ వేసవిలో అక్కడక్కడ అడవుల్లో మంటలు వ్యాపిస్తున్న విషయం తెలిసిందే. సంబంధిత సిబ్బందికి ఇదివరకే మెమో జారీ చేశాం. ఇచ్చోడ గుడియత్నూరు అటవీ అధికారులను అలర్ట్ చేశాం. చిన్న నిప్పుతో కూడా మంటలు చెలరేగుతున్నాయి. ఈ విషయంలో ప్రజలు ముఖ్యంగా రైతులు తమ పంట చేనులో ఎండిన పత్తి కర్రలను కాల్చివేసే క్రమంలో రాత్రివేళ అడవులకు అంటుకుంటున్నాయి. చింతగూడ , దంపూర్ లో జరిగిన కార్చిచ్చుపై పకడ్బందీ చర్యలు తీసుకుంటాం.

**- ప్రశాంత్ బాజీరావు పాటిల్, ఆదిలాబాద్ డీఎఫ్ఓ**

## ఇంద్రకీలాద్రిపై బ్రహ్మోత్సవాలు

- చైత్రమాస ఉత్సవాలు ప్రారంభం
- దుర్గమ్మ చెంతకు తరలివస్తున్న భక్తులు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ ఈవో
- సాయంత్రం వెండి పల్లకీలో ఊరేగింపు



విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా చైత్ర మాస బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శ్రీ క్రోధి నామ సంవత్సరం చైత్రశుద్ధ ఏకాదశి రోజున ఉదయం 9,00 గంటలకు ఉపాలయం శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. మంగళ వాయిద్యాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఆలయ స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు, ప్రధాతనార్చకులు, అర్చక సిబ్బంది శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి శ్రీ గంగా దుర్గ మల్లేశ్వర స్వామి దంపతులకు మంగళ స్నానాలు ఆచరించి, అనంతరం వధూవరులుగా అలంకరించారు.

### పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ ఈవో

కార్యక్రమం లో ఆలయ కార్యనిర్వహణాధికారి కె ఎస్ రామరావు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఆదిదంపతులకు పట్టువస్త్రాలు సమర్పించారు. శుక్రవారం సాయంత్రం 4 గం శ్రీ విగ్నేశ్వర స్వామి పూజ, పుణ్యాహవచనం, అంకురారోపన, అఖండ దీప స్థాపన, కళాశారాధన, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్టాపన బలిహరణ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు వెండి పల్లకీ పై మల్లిఖార్జున మహా మండపం నుంచి బయలుదేరి కనకదుర్గా నగర్, రథం సెంటర్, బ్రాహ్మణ వీధి, కోమలావిలాస్ సెంటర్, సామారంగం చౌక్, బ్రాహ్మణ వీధి, రథం సెంటర్ మీదుగా రథోత్సవం జరుగుతుంది.



మగ్గం వర్క్ వేస్తున్న మహిళలు

## మహిళలకు భారతీయ స్టేట్ బ్యాంకు వారి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ



మన సాక్షి గొంతుక /మొయినాబాద్ రూరల్

భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి సంస్థ చిల్కూర్ నందు గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వబడును. ఆసక్తి గలవారు 19-04-2024 సంస్థ కార్యాలయంలో లేదా క్రింద ఇవ్వబడిన ఫోన్ నెంబర్ల ద్వారా మీ పేరు నమోదు చేసుకోగలరు.... అభ్యర్థులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కు చెందిన వారై ఉండాలి. వయోపరమితి: 19 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల లోపు ఉండాలి, తేది : 22/04/2024 నుండి 21/05/2024 వరకు, 30 రోజులు శిక్షణ ఉండును అభ్యర్థులు సమర్పించవలసిన ధృవ పత్రములు. 1.SSC మెమో 2. రేషన్ కార్డ్ 3. ఆధార్ కార్డ్ 4. 4 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు 5. బ్యాంక్ పాస్ బుక్ అన్ని జిరాక్స్ కాపిలు సమర్పించవలేను! ఉచిత శిక్షణతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి ,ఉచిత భోజన సౌకర్యం మరియు ఉచితముగా యూనిఫాం, టూల్ కిట్స్ ఇవ్వడం జరగుతుంది అని సంస్థ సంచాలకులు కె.రమేశ్ తెలియజేశారు. వివరములకు:8500165190,7981951167(ఉ.10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు) పై ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు సంస్థ చిరునామా SBIRSETI, చిల్కూర్ గ్రామం మొయినాబాద్ మండలం,రంగారెడ్డి జిల్లా

## పట్టుదలతో చదివి డాక్టర్ పట్టా అందుకుంటున్న బూరాడ ఝాన్సీ




మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి రామంతపూర్ ఉప్పల్

నీ పట్టుదలకు హ్యాండ్సప్ సంకల్ప బలం ఉంటే విజయాన్ని ఎవరు ఆపలేరు అనడానికి నిదర్శనం శ్రీకాకుళం జిల్లా , కడుము గ్రామం చెందిన బూరాడ ఝాన్సీ పట్టుదలతో చదివి డాక్టర్ పట్టా అందుకోవడం జరిగింది అదేవిధంగా ఝాన్సీ గారు మాట్లాడుతూ నా తల్లిదండ్రులు నాకు మద్దతుగా నిలిచారు అని చెప్పారు ఏదైనా సాధించాలంటే సంకల్పం పట్టుదల ఉండాలని బలం విశ్వాసం ఉంటే మనం ఏదైనా సాధించగలమని చెప్పారు

## నవవధువు కు పుస్తే మట్టెలు అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్

గజ్వేల్, మర్కుక్, ఏప్రిల్,19,మనసాక్షి గొంతుక



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన దుబ్బాసి యాదవ్వ, మల్లయ్య కూతురు మహేశ్వరి వివాహానికి పుస్తే మట్టెలు అందజేసిన ఎంపీపీ పాండు గౌడ్,ఈ సందర్భంగా పెళ్ళి కూతురు కుటుంబ సభ్యులు ఎంపీపీ పాండు గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామంలో పేదింటి ఆడబిడ్డలకు, నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎంపీపీ పాండు గౌడ్ ను పలువురు అభినం దించారు. కార్యక్రమంలో కర్రోల్ల నర్సింలు,దుబ్బాసి బాలయ్య,మల్లయ్య,బాలకృష్ణ, బిక్షపతి,స్వామి,నర్సింలు,నర్సయ్య,బాబు,చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.





# చిల్కూర్ బాలాజీ దేవస్థానంకి పోటెత్తిన భక్తజనం


మన సాక్షి గొంతుక :ప్రతినిధి ఎలగని మహేష్ గౌడ్ /మొయినాబాద్ రూరల్

చిల్కూర్ బాలాజీ దేవస్థానం లో సంతానం లేని మహిళలు కు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా గరుడ ప్రసాదం పంపిణి చేపట్టారు . మహిళలు ప్రసాదం స్వీకరించడం ద్వారా పిల్లలు కలుగుతారని భగవంతుని పైన నమ్మకం తో పోటేత్తిన భక్తులు ఒక్కసారిగా భక్తుల రద్దీ పెరిగిపోయింది,4 నుంచి 5 వేల మంది వస్తారనే అంచనా వేశమన్నారు. నిర్వాహకుల అంచనా కి మించి దాదాపు 50 వేల భక్తులు రావడం కిటకిటలడింది. ఎటు చుసిన జన సంద్రోహం గా మారింది .ఉదయం 4:00 నుండే వాహనల రద్దీ పెరిగిపోతుండడం తో పోలీసులు ఎప్పటికి అప్పుడు వాహనదారులను దారి మల్లించి కాళీ స్థలల లో పార్కింగ్ చేపట్టారు వాహనాలలోనే కాకుండా కాలి నడకన పంపించమన్నారు గుడికి ఒకే దారిలో వెళ్లకుండా చిల్కూర్ గ్రామం నుండి ఇటు మొయినాబాద్ నుండి వెళ్లేలా దారి మల్లించరు.

## సీఎం మాటలు మాదిగలు నమ్మే పరిస్థితి దాటిపోయింది.

**- మాదిగల వర్గీకరణ విషయంలో సీఎం కల్ల బొల్లి మాటలతో కాలయాపన.**

**- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ విమర్శ.**



మన సాక్షి గొంతుక /షాద్ నగర్ ప్రతినిధి:-

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న 3 ఎస్సీ రిజర్వ్డ్ ఎంపి స్థానాలు మరియు కంటోన్మెంట్ ఎస్సీ రిజర్వ్డ్ అసెంబ్లీ స్థానాల్లో ఒక్క టికెట్ కూడా కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహం పట్ల మాదిగ ప్రజల హృదయాలు ఆవేదనతో రగిలిపోతుంటే నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు పుండు ముందు కారం చల్లినట్లుగా ఉందని విమర్శించారు.జరిగిన తప్పును సరిదిద్దుకోకుండా రేవంత్ మాదిగలతో వైరం పెంచుకోవడానికి సిద్ధంగా ఉన్నాడనే భావన కనిపిస్తుందని.. దానికి అనుగుణంగా మాదిగలు కూడా యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రజల ముందు ముఖ్యమంత్రి స్థాయిలో కల్ల బొల్లి మాటలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టులో నియమించిన ఉద్దండుడైన అడ్వకేట్ ఎవరో, ఆయన పేరు ఏమిటి బయట పెట్టాలని ప్రశ్నించారు.ఫిబ్రవరి 6,7,8 తేదీలలో సుప్రీం కోర్టులో విచారణ జరిగితే 6 వ తేదీన మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ నేతృత్వంలో సుప్రీం కోర్టుకు వచ్చిన బృందం ప్రెస్ మీట్ పెట్టి వివేక్ టాంకా అనే న్యాయవాదిని తెలంగాణ ప్రభుత్వం తరుపున నియమిస్తున్నట్లు ప్రకటించారు .కానీ 7 వ తేదీన జరిగిన విచారణలో వివేక్ టాంకా పాల్గొనలేదు. మరి ఎవరు వాదనలు వినిపించారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. 7 వ తేదీన ఆఘమేఘాలమీద సిద్దార్థ లుద్రా అనే న్యాయవాదిని నియమిస్తే కనీసం వర్గీకరణ మీద అధ్యయనం చేసే సమయం కుడా లేదు.అందువల్ల కోర్టు హాల్ లోనే మంద కృష్ణ మాదిగ లుద్రా గారికి వర్గీకరణ ప్రాముఖ్యతను వివరించి కోర్టులో వినిపించాల్సిన అంశాలను వివరిస్తే వాటిని వాదనలు లుద్రా వినిపించారు. ఇందులో మీ పాత్ర ఏమైనా ఉందా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మాదిగలను మభ్య పెట్టడానికి ఎందుకు అబద్ధాలు చెబుతారని అన్నారు.అలాగే మంద కృష్ణ మాదిగ జైలులో ఉన్నపుడు నేనే న్యాయవాదిని పెట్టానని మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి ఆ న్యాయవాది ఎవరో ప్రజలకు స్పష్టీకరణ చేయాలన్నారు . మంద కృష్ణ బెయిల్ కు రేవంత్ రెడ్డి కి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఎమ్మార్పీఎస్ లీగల్ సెల్ కు సంబంధించి మాదిగ లాయర్స్ ఫెడరేషన్ సంస్థ యొక్క న్యాయవాదులంతా ఒక బృందంగా ఏర్పడి తమ శక్తిని ధారపోసి బెయిల్ తెచ్చారని అన్నారు. అయితే మంద కృష్ణ నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సమాజం యావత్తు మద్దతుగా నిలబడిందని అలాగే రేవంత్ రెడ్డి కూడా మద్దతు తెలిపారని అన్నారు. అంతేకాని బెయిల్ విషయంలో రేవంత్ ప్రమేయం లేదని అన్నారు.రేవంత్ రెడ్డి మాదిగలకు చేసింది గోరంత చెప్పేది కొండంత అని ఎద్దేవా చేశారు. రేవంత్ చేసిన దానికన్నా మాదిగలే అత్యధికంగా రేవంత్ రెడ్డికి మేలు చేశారని అన్నారు.అది సాక్షాతూ రేవంత్ రెడ్డి స్వయంగా ఒప్పుకున్నారని అన్నారు . డిల్లీలో జరిగిన మాదిగల సభలో మాట్లాడుతూ " మొదటి సారి జెడ్పీటీసీగా నిలబడితే మంద కృష్ణ మాదిగ కార్యకర్తలే గడప గడపకు తిరిగి నా గెలుపును భూజలకెట్టుకొని గెలిపించుకుకున్నరని, రెండవ సారి ఎమ్మెల్సీగా నిలబడితే మంద కృష్ణ అనుచరులే ప్రజాప్రతినిధుల కాళ్ళు వెళ్ళు మొక్కి గెలిపించారని, కొడంగల్ ఎమ్మెల్యేగా గెలువడనికి, మల్కాజ్ గిరి ఎంపీ గా గెలిచి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కావడానికి నా రెడ్డి కులస్థులు నాతో ఉన్నారో లెరో కానీ మాదిగలు మాత్రం నా వెన్నంటే ఉన్నారని రేవంత్ రెడ్డి ప్రకటించాడు.నా కుటుంబం కోసం ఎంత అంకితభావంతో పని చేస్తానో మాదిగల కోసం కూడా అంతే అంకితభావంతో పని చేస్తానని రేవంత్ అన్నారు.


మరి ఇప్పుడూ ఆ నిబద్ధత ఎటు పోయింది? మీ రెడ్డి కులానికి 6 ఎంపీ టికెట్ల ఇప్పించుకున్న మీరు మాదిగలకి ఒక్క టికెట్ కూడా ఎందుకు ఇవ్వలేదో చెప్పాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.మాదిగలను పార్లమెంట్ కు పంపడానికి అవకాశం ఇవ్వని మీరూ వర్గీకరణ చేస్తామని అని మాట్లాడితే నమ్మడానికి మాదిగలు చెవుల్లో పువ్వులు పెట్టుకొని లేరని అన్నారు.రేవంత్ రెడ్డి గత వంద రోజుల్లో మాదిగలకు కల్పించిన ప్రాతినిధ్యం అరకొరగా ఇచ్చినవే. వాటిని గొప్పగా చెప్పుకోవడం సిగ్గు చేటు.రెడ్డిలకు ఇచ్చిన పదవులు ఎన్ని? మాదిగలకు ఇచ్చిన పదవులు ఎన్ని లెక్కలు బయట పెట్టాలని డిమాండ్ చేశారు.సీఎంఓ కార్యాలయంలో సంగీత అనే అధికారి ప్రోటోకాల్ పదవి అన్నిట్లో చివరిది. విప్ పదవి అడ్లూర్ లక్ష్మన్ కుమార్ ఒక్కడికే ఇవ్వలేదు.అవి నలుగురుకీ ఇచ్చారు. నిజాయితీ ఉంటె రెడ్డిలకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చారు, మాలలకు ఉప ముఖ్యమంత్రి, స్పీకర్ పదవి ఇచ్చారు,మాదిగలకు కూడా మరో మంత్రి పదవి ఇచ్చి మాట్లాడాలని డిమాండ్ చేశారు.మంత్రి పదవులు గూర్చి మాట్లాడకుండా పార్లమెంట్ స్థానాల గూర్చి మాట్లాడకుండా భవిష్యత్ లో పార్టీ పదవులు, నియామక పదవులు ఇస్తామని మాట్లాడడం మాదిగలను అవమానించడమే అని అన్నారు.ఊడిగం చేయడానికీ మాదిగలు పార్టీ పదవులు ఇస్తానని చెప్పడం,అధికార పదవులు రెడ్డిలకు మాలలకు దోచి పెట్టడం రేవంత్ రెడ్డి మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు.జనాభా ప్రాతిపదికన మాదిగలకు,మాలకు, ఉప కులాలకు ప్రాతినిధ్యం కల్పిస్తామని ,సామాజిక న్యాయం అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ఆ హామీకి సమాధి చేసిందని అన్నారు .

ఇచ్చిన హామీ పట్ల వంద రోజుల్లోనే కట్టుబడి లేని కాంగ్రెస్ వల్ల ఎస్సీ వర్గీకరణ జరగడం అసాధ్యమైన పని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మాదిగలను దూరం చేసుకుంటుంది అందుకు కారకుడు ఖర్గే, రేవంత్ రెడ్డి మాత్రమే అన్నారు.

మాలలు రాజకీయం చేసి రేవంత్ సీఎం కుర్చీ గుంజుకుంటారో లేదో తెలియదు కానీ మాదిగలకు ఇదే అన్యాయం చేస్తే పోరాడి రేవంత్ ను కుర్చీ నుండి దించుతారని హెచ్చరించారు.చేసిన తప్పులను సరిదిద్దుకుని పార్లమెంట్ స్థానాల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి, లేని యెడల ఈ ఎన్నికల్లో మాదిగలను కాంగ్రెస్ ఓటు అడుగవద్దు.మాదిగలు కాంగ్రెస్ ను బొంద పెట్టడానికే ఈ ఎన్నికలలో ఓట్లు వేస్తారని తెలిపారు.

## ఘనంగా శ్రీ రంగనాయకుల స్వామి వారి రధోత్సవం

గజ్వేల్,జగదేవపూర్, ఏప్రిల్,19,మనసాక్షి గొంతుక



జగదేవపూర్ మండల కేంద్రములోని శ్రీ రంగనాయకుల స్వామి వారి రధోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథోత్సవంలో మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాచారం కనకయ్య



మాట్లాడుతూ రంగనాయకుల స్వామి వారి ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి రఘు పంతులు,మారుతి వెంకట్ నరసింహా రెడ్డి,మన్నే ప్రకాష్,రవి మన్నే వారి కుటుంబ సభ్యులు,నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలపై దాడి చేయాలనుకోవడం హేయమైన చర్య

**కుట్ర దారులకు కఠిన శిక్షలు విధించాలి**

**మంగీలా చౌవాన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఖమ్మం జిల్లా**



మన సాక్షి గొంతుక:తెలంగాణ బ్యూరో

తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద దాడి చేసే పన్నాగాన్ని ఖండిస్తున్నామని ఖమ్మం కాంగ్రెస్ యువజన నాయకులు, మంగీలా చౌవాన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి దుర్మార్గపు చర్యలు చేయాలనుకోవడం అమానుషం అని తెలిపారు. ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చిన కథనం ప్రకారం.. తుమ్మలపై జరిగిన కుట్టను ఖండిస్తున్నామని, భౌతిక దాడులకు పాల్పడాలనుకోవడం దారుణమని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎప్పుడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని శాంతి సామరస్యాలతో ప్రజలు కలిసిమెలిసి ఉండేవారని ఇటువంటి జిల్లాలో కుట్ర దారులు ఎంత పెద్ద వారైనా చర్యలు తీసుకోవాలని, దోషలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులను నడిరోడ్డు మీద ఉరితీయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలందరికీ న్యాయం చేసే మనిషి తుమ్మల అని, ప్రతీకారం తీర్చుకునే వ్యక్తి కాదని అటువంటి వారిపై దాడి చేయాలనుకోవడం బాధాకరమైన విషయమని అన్నారు. ఉన్నత స్థానంలో ఉండి ప్రజలకు ప్రాణాలు పోసి న్యాయం చేసే డాక్టర్, పోలీసు అధికారులు ఈ కుట్ర లో పాలుపంచుకోవడం దారుణమని దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలను ప్రశాంతంగా జరిపించాలని ఖమ్మం సి.పి. కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మంగీలా చౌహన్ అన్నారు.

## నేషనల్ నవక్రాంతి పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థిగా సిలివెరీ ఇంద్రాగౌడ్



గజ్వేల్,ఏప్రిల్,19, మనసాక్షి గొంతుక

హైదారబాద్ స్టేట్ ఆఫీస్ లో నేషనల్ నవక్రాంతి పార్టీ జాతీయ అధ్యక్షుడు కనకం శ్రీనివాస్ రావు చేతుల మీదుగా బీఫామ్ తీసుకున్న సిలివెరీ ఇంద్రాగౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనను నమ్మి మెదక్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రజా వ్యతిరేకత ఓట్లతో విజయం సాధిస్తానని,ప్రజా సేవే లక్ష్యంగా,ప్రజల కొరకు ముందుకు వస్తున్నాను. మెదక్ ప్రజలందరూ కూడా ఆశీర్వదించగలరని సిలివెరీ ఇంద్రాగౌడ్ కోరారు.

## చిల్కూర్ బాలాజీ దేవస్థానం భక్తులకి దాహర్తి తీర్చిన హిమయత్ నగర్ గ్రామస్తులు



మన సాక్షి గొంతుక :ప్రతినిధి మొయినాబాద్ రూరల్

చిల్కూర్ దేవస్థానం కి వెళుతున్న భక్తులకి మార్గమధ్యలో హిమాయత్ నగర్ గ్రామస్తులు భక్తులకు దారిలో వెళ్ళేవాళ్లకు తీవ్రమైన ఎండలకు తోడు దాహం తీర్చి ఉపాశమనం కల్గించారు.కట్టమీద ప్రకాష్ మాట్లాడుతూ భక్తులు ఎండలో వెళుతుంటే నీరసంగా కనిపిస్తుడడం చూసి చలించి మానవతా దృక్పధం తో అప్పటికప్పుడు నీళ్ల సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో, కట్టమీది శ్రీను మాల ఎల్లేష్ కంజర్ల రాజు పూడూరు రాజు కుశంగళ్ళ నవీన్, షేక్ సమీర్, గునుగుర్తి ప్రశాంత్, కట్టమీద అన్వేష్ ,కంజర్ల రోషన్ ,కంజర్ల అనుక్. పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ చల్లా వంశీ చందర్ రెడ్డి

**నామినేషన్కు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లిన కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులులి మహబూబ్ నగర్ లో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు.**

**ఇసుకేస్తే రాలనంతగా తరలొచ్చిన కాంగ్రెస్ శ్రేణులు. పాలమూరులో రెపరెపలాడిన మూడు రంగుల కాంగ్రెస్ జెండాలు.**





మన సాక్షి గొంతుక :రంగా రెడ్డి జిల్లా

మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ చల్లా వంశీ చందర్ రెడ్డి గ నామినేషన్ కార్యక్రమానికి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి ఆధ్వర్యంలో కేశంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిశుక్రవారం నామినేషన్ కార్యక్రమానికి ఉప్పెనల తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికి, ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాలమూరు బిడ్డలు,నామినేషన్ సందర్భంగా ముఖ్యమంత్రి కి, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి నీరాజనాలు పలికిన ప్రజానీకం, సందర్భంగా జడ్పిటిసి తాండ్ర విశాలా శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత గ్యారెంటీగా అమలుపరుస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ, జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంటు స్థానాలు చేసుకుంటుందని, షాద్ నగర్ పార్లమెంట్ నుంచి చెల్లా వంశీచందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని, సందర్భంగా జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి అన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం..!

**నిడిగొండ శ్రీనివాస్ ను శాలువతో సత్కరించిన సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ సిద్దిపేట

సిద్దిపేట జిల్లా నియోజకవర్గంలో ప్రచారంలో భాగంగా మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మదును గెలిపించాలని మెదక్ కిసాన్ కాంగ్రెస్ ఇంచార్జ్ నిడిగొండ శ్రీనివాస్, సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్ పూజల హరి నీ కలిశారు. మెదక్ పార్లమెంట్ కిసాన్ కాంగ్రెస్ ఇన్చార్జిగా నియమితమైన నిడిగొండ శ్రీనివాస్ కు శు భాకాంక్షలు , తెలియజేసి శాలువాలతో సత్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు ఈరోజు రైతులకు 2680 రూపాయల మద్దతు ధర ఎంఎస్పీ ధర ఉండవలసిందిగా 2200 ఉన్నది అంటే గత బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాల పరిపాలనలో రైతులు వేల కోట్ల రూపాయలను మోసపోయారని అన్నారు. మోడీ పాలల్లో రైతులకు లబ్ధి జరగలేదని రైతులకు రుణమాఫీ గత కేంద్ర ప్రభుత్వం గానీ గత రాష్ట్ర ప్రభుత్వాలు గాని చేయలేదని రైతుల సబ్సిడీలు ఇవ్వలేదని, అకాల వర్షాలు వడగండ్ల వర్షాలకు రైతులు నష్టపోతే రైతులకు ఏమాత్రం ఆదుకోలేదని అన్నారు. ఎంపీగా నీలం మధును గెలిపించుకొని పార్లమెంటుకు పంపి ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని చేద్దామని పిలుపునిచ్చారు. దానికి ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడి కృషి అవసరమని అన్నారు. ఈ సందర్భంగా కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, సిద్దిపేట మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి , చంద్రమౌళి గౌడ్ ఇతర కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నర్మెట్టలో బూర నర్సన్న గెలుపు కోసం ఇంటింటి ప్రచారం

**ఢిల్లీలో మోడీ ,భువనగిరిలో బూర గెలుపు పేద ప్రజల అభివృద్ధికి మలుపు**



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

బిజెపి నర్మెట్ట మండల అధ్యక్షులు దరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో డీసీ తండాలో గడప గడపకు ప్రచారం చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూనరమెట్ట మండలంలోని ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులఆధ్వర్యంలో భువనగిరి పార్లమెంటు బిజెపి అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మన ప్రియతమ నేత విశ్వ గురువు పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత నరేంద్ర మోడీ గారిని 3వసారి భారత ప్రధానమంత్రిగా చేయాలని మరియు పేదలకు అందుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.మోడీ ప్రభుత్వం వస్తేనే దేశాన్ని రక్షా అని ప్రపంచ దేశాలే భారతదేశం వైపు చూసే విధంగా గత పది సంవత్సరాల పాలన మన మోడీ ప్రభుత్వమని మరియు 500 సంవత్సరాల హిందువుల కళ అయినటువంటి రామ మందిరాన్ని నిర్మించిన ఘనత శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం ది అని అన్నారు.గత పది సంవత్సరాలలో 370 ఆర్టికల్ ,మరియు త్రిబుల్ తలాక్ ,స్వచ్ఛభారత్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం,గరీబ్ కళ్యాణ్ యోజన ద్వారా పేద ప్రజలకు రేషన్ బియ్యం పంపిణీ,ఆయుష్మాన్ భారత్ కార్డు, ఫసల్ బీమా యోజన,దేశంలోని రైతులకి కిసాన్ సమృద్ధి యోజన,నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల్లో పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందాయని అన్నారు.ముచ్చటగా మూడోసారి ప్రధానిగా గెలిపిస్తే ఐదో ఆర్థిక వ్యవస్థలో ఉన్న భారతదేశం మూడో ఆర్థిక వ్యవస్థ ఎదుగుతుందని మన దేశ భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీ గారిని ముచ్చటగా మూడోసారి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమం గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కొర్ర సాయినాథ్, మండల కార్యదర్శి కొర్ర నరేష్,బిజెపి సీనియర్ నాయకులు భూక్య సురేష్,బూత్ అధ్యక్షులు భూక్య శ్రీనివాస్,జగపతి,హుస్సేన్ మరియు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి శుక్రవారం భారీగా చేరికలు జరిగాయి.జనగామ పట్టణ నాలుగవ వార్డ్ కౌన్సిలర్ మంత్రి సుమలత శ్రీశైలం మరియు బీఆర్ఎస్ నుండి జనగామ ముఖ్య నాయకులు ఆరుట్ల లోకమంతరెడ్డి,గుజ్జుల తుకారం,తొట్టె నర్సింగ్ యాదవ్ మరియు జనగామ పట్టణ యువకులు భారీగా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనగామ మండల పిఏసిఎస్ చైర్మన్ నిమ్మతి మహేందర్ రెడ్డి,మేడ శ్రీనివాస్,జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,ధర్మ గోవర్ధన్ రెడ్డి,కాగితపురం మహేందర్ రెడ్డి, కైదాపురం రాజిరెడ్డి,బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,శివరాత్రి కుమార్,రవీందర్, గాజె అనిల్,శివరాత్రి అఖిల్ మరియు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్, భారీ ర్యాలీ విజయవంతం చేయాలి

### డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:



ఈ నెల 21వ తేదీ ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రులు భువనగిరి పార్లమెంటు ఎన్నికల సమన్వయ కర్త మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విచ్చేస్తున్న సందర్భంగా జనగామ నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నేతలు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమంను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కోరారు.వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని కావున జనగామ నియోజకవర్గంలోని యువజన కాంగ్రెస్,మహిళ కాంగ్రెస్ అన్ని గ్రామ కమిటీల అధ్యక్షులు,అన్ని బూత్ కమిటీల సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులుఎస్సీ సెల్,ఎస్టీ సెల్,ఎన్.ఎస్.యు.ఐ,మహిళ విభాగాలు కార్మిక కర్షక మేధావులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జనగామ డిసిసి అధ్యక్షులు,జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

గజ్వేల్,ఏప్రిల్,19,

మనసాక్షి గొంతుక



మైనంపల్లి హనుమంతరావు మల్కాజ్గిరి,మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ మున్సిపాలిటీకి చెందిన బద్రి,మాజీ కౌన్సిలర్స్ నర్సింలు మైనాపల్లి హనుమంతరావు చేతుల మీదుగా పార్టీ కండువా వేసుకుని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

# బర్రకు ఎలక్షన్ టైంలో బీసీలు కనబడుతారు

- హైదరాబాద్ ను రెండో రాజధాని చేస్తా అనడం అత్యంత ప్రమాదకరం
- బిఆర్ఎస్ బిజెపికి బీ టీం
- ప్రెస్ మీట్ లో నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ చేర్యాల



నాగపురి కిరణ్ కుమార్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొదటి ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, ఈ ప్రాంతానికి గత మాజీ ఎంపీగా,సుపరిచితుడైన, అనునిత్యం ఈ ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి, ఎన్ ఎస్ యు ఐ వివిధ స్థాయిలో పనిచేసి భువనగిరి టికెట్ సాధించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి కి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి, మా నాన్నగారైన మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని అన్నారు. రాబోయే భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, 21 తారీకు నాడు చామల నామినేషన్ కు నియోజవర్గం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు తరలి వెళ్ళాలని, నామినేషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నందున, ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. భువనగిరి పార్లమెంటులో ప్రధాన పోటీ కాంగ్రెస్,బిజెపి మధ్యనే ఉంటుంది. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి బీటింగా వ్యవహరిస్తుంది. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లో బిఆర్ఎస్ గెలిచిన ఏకైక సీటు జనగామ, కానీ ఇక్కడ ఎటువంటి కార్యక్రమం చేయకుండా ఇక్కడున్నటువంటి పార్టీ యంత్రాంగాన్ని వరంగల్ పార్లమెంటు పరిధిలో కార్యక్రమాలు నిర్వహించడమే దీనికి నిదర్శనం.ఇక్కడ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ తన ప్రచారంలో భాగంగా కొన్ని మీడియా ఛానల్లో గాని, సోషల్ మీడియాలో గాని బిజెపికి 17కి 17 సీట్లు గెలిపిస్తే హైదరాబాదును రెండో రాజధానిగా చేస్తా అన్నారు. దీని అర్థం ఇక్కడ ప్రజలందరూ గమనించాలి .హైదరాబాద్ అనేది తెలంగాణకు గుండెకాయ లాంటిది. తెలంగాణకు వచ్చే ఆదాయం సుమారు 50% హైదరాబాదు నుండి వస్తున్నది. దేశ రెండో రాజధానిగా చేస్తే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి అర్థం లేనట్టు అవుతుంది. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు అన్ని మనం చూస్తున్నవే, అక్కడ ప్రభుత్వాన్ని పాలన చేయకుండా బిజెపి కేంద్ర ప్రభుత్వం నియమించిన లెఫ్టినెంట్ గవర్నర్ తో అడ్డుకుంటున్నారు .ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వానికి అస్థిర పరుస్తున్నారు. రేపు ఇక్కడ కూడా అక్కడ మాదిరిగానే ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే నీ ఉద్దేశ్యమా. బూర నరసయ్య భువనగిరి పార్లమెంట్ పరిధిలో బీసీ మరియు కులం అనే కార్డుతో ఎమోషనల్ డ్రామా క్రియేట్ చేస్తున్నారు. తను ఎంపీ ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో నియోజవర్గంలో ఒక్క బీసీ నేతను తయారు చేశావా, అదే మా నాన్నగారిపై ,నాపై ఆరోపనలు చేపిస్తున్నావు కదా, జనగామ నియోజకవర్గంలో మెజారిటీ బీసీ, ఎస్సీ ,ఎస్టీ నాయకులను తయారుచేసిన వ్యక్తి నాగపురి రాజలింగం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రఖ్యాత కొమరవెల్లి టెంపుల్ చైర్మన్ పదవిని ఒక ఎస్సీకి ఇచ్చిన ఘనత నాగపురి రాజలింగం . నీతి నిజాయితీకి కేరాఫ్ అడ్రస్ నాగపూర్ కుటుంబం. మాకు అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గం లో తిరగలేరు, ఇకనైనా ఈ పిచ్చి ప్రయత్నాలు మానుకోవాలని హెచ్చరిస్తున్నా.

జనగామ నియోజకవర్గంలోని చేర్యాలలో నేనే పాలిటెక్నిక్ కాలేజ్ తెచ్చావ్ అంటున్నావ్ కదా, వాస్తవంగా పాలిటెక్నిక్ కాలేజ్ 2014 ముందట అంటే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అనుమతులు ఇచ్చి నిధులు కేటాయించింది. తదనంతరం ప్రభుత్వం మారడంతో అది పూర్తయి దానిని 29 సెప్టెంబర్ 2016 నాడు అప్పటి విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. దీనిని నువ్వు సాధించారని చెప్పడం సిగ్గుచేటు ,అదే జనగామ లో ఎందుకు లేదు పాలిటెక్నిక్ కాలేజ్. ఇకనైనా విషపు ప్రచారాన్ని మానుకోవాలని కోరుకుంటున్నాను. ఏది ఏమైనా భువనగిరి పార్లమెంటు పరిధిలో చామల కిరణ్ కుమార్ రెడ్డి రికార్డ్ స్థాయి మెజార్టీ తో గెలవడం ఖాయం అని అన్నారు

# తెలంగాణ తూర్పు కాపు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మనసాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి రామంతపూర్ ఉప్పల్



తెలంగాణ తూర్పు కాపు హక్కుల పరిరక్షణ సమితి విద్యా విజ్ఞాన అభివృద్ధి గౌరవనీయులై సీఎం రేవంత్ రెడ్డి గారికి వినమ్రంగ మనవి చేస్తున్నాము శ్రీకాకుళం జిల్లా వాసుల ముఖ్యమైన సమస్యలు తెలంగాణలో తీసిన 26 కులాల తూర్పు కాపులను మళ్లీ తెలంగాణలో కలపాలని కోరుతున్నాము అదేవిధంగా తూర్పు కాపులను ఓబీసీ రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్రమంతా అమలు జరగాలి మరియు పార్లమెంట్లో ఓ బీసీ బిల్లు చట్టం చేసి గెజిటెడ్ నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలని కోరుతున్నాము అదేవిధంగా 26 కులాలని తూర్పు కాపులని తెలంగాణలో కలపాలని మనవి చేస్తున్నాము అదేవిధంగా శ్రీకాకుళం జిల్లా వాసులం ఎంతోమంది తెలంగాణలో నివసిస్తున్నాము కానీ ఇప్పుడు వరకు తూర్పు కాపు సంఘానికి కానీ శ్రీకాకుళం జిల్లా వాసులు గాని ఇప్పుడు వరకు ఒక కమిటీ హాల్ స్థలాన్ని గాని గవర్నమెంట్ మాకు కేటాయించలేదు ఇప్పుడుకైనా గవర్నమెంట్ కి మనవి చేస్తున్నాము ఒక కమిటీ హాల్ స్థలాన్ని కేటాయించి కమిటీ హాల్ కట్టించవలసిందిగా సీఎం గారికి రేవంత్ రెడ్డి గారికి మేము అందరం శ్రీకాకుళం జిల్లా వాసు అందరం మనవి చేయడం జరుగుతుంది దయచేసి మా సమస్యలన్నీ చూసి మీరు పరిష్కరించాలని సవినయంగా వేడుకుంటున్నాముతెలంగాణ తూర్పు హక్కుల పరిరక్షణ సమితి ఉప్పల్ నియోజకవర్గం రామంతపూర్

# సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టి ఇబ్బంది గురి చేసిన వ్యక్తిపై కేసు నమోదు

### రామకృష్ణాపూర్ ఎస్సై రాజశేఖర్

మన సాక్షి గొంతుక /మంచిర్యాల జిల్లా




రామకృష్ణాపూర్ శుక్రవారం.యువత జనం కోసం గ్రూప్ లో దానికి సంబంధించిన సోషల్ మీడియాలో గ్రూప్ అడ్మిన్ ఎర్రబెల్లి రాజేష్ అనే వ్యక్తి అసభ్యకరమైన పోస్టులు పెట్టి పాత్రికేయులను ఇబ్బందికి గురి చేసిన రాజేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. చట్టం దినపత్రిక విలేఖరి దండు సదానందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.రానున్న లోక్ సభ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీల వారు పోలీస్ వారికి సహకరించాలని, ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు పాటించి శాంతి పూర్వక వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని, అనవసరంగా సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టులు పెట్టి , రాజకీయ పార్టీల మధ్య గొడవలు పెట్టే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.

TELTEL12349
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక





# హిందీ హక్కులు 200కోట్లు



అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పుష్ప-2' (ది రూల్) చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొని ఉన్న విషయం తెలిసిందే. 'పుష్ప-ది రైజ్' పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించడంతో సీక్వెల్ కోసం అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఆగస్ట్ 15న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కొద్ది రోజుల క్రితం బన్నీ పుట్టిన రోజు సందర్భంగా విడుదల చేసిన టీజర్ సోషల్‌మీడియాలో రికార్డులు క్రియేట్ చేసింది.

గంగమ్మ జాతరలో అమ్మవారి గెటప్‌లో అల్లు అర్జున్ పర్‌ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. టీజర్‌తో సినిమాపై మరింతగా అంచనాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో 'పుష్ప-2' హిందీ థియేట్రికల్ హక్కులను 200కోట్లకు కొనుగోలు చేశారని బాలీవుడ్ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ అనిల్ తడానీ ఈ సినిమా రైట్స్‌ను సొంతం చేసుకున్నారని సమాచారం.




## రీ ఎంట్రీ కోసం.. తహతహ

హీరోయిన్ తమన్నాని ఫ్యాన్స్ మిల్కీ బ్యూటీ అంటూ అభిమానంతో పిలుచుకుంటారు. తమన్నా మాదిరిగా మిల్కీ స్కిన్ టోన్‌తో ఆకట్టుకునే విధంగా ఉన్న మెహ్రీన్ కి కెరీర్ ఆరంభంలో జూనియర్ మిల్కీ బ్యూటీ అనే పేరును కొందరు పెట్టారు. తమన్నా మాదిరిగా మెహ్రీన్ కెరీర్ లో ఆశించిన స్థాయిలో సక్సెస్ అవ్వలేక పోయింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా కాలం అయినా కూడా ఇంకా ఆఫర్ల కోసం, హిట్ కోసం ఎదురు చూస్తూనే ఉన్న మెహ్రీన్ సోషల్ మీడియాలో మాత్రం స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తూ అదుర్స్ అనిపించుకుంటూ ఉంటుంది. తాజాగా మరోసారి మెహ్రీన్ చూపు తిప్పుకోనివ్వని విధంగా షో చేసింది. విభిన్నమైన డిజైనర్ డ్రెస్ లో క్లీవేజ్ షో చేస్తూ థైస్ అందాన్ని చూపించిన ముద్దుగుమ్మ మెహ్రీన్ ఫోటోలు వైరల్ అవుతు న్నాయి. ఇంతటి అందగత్తెకు ఎందుకు టాలీవుడ్ లో కానీ ఇతర భాషల్లో కానీ ఆఫర్లు రావడం లేదు అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫోటోకు నేను కూడా ఈ ఫోటోను చూస్తూ ఉండి పోతున్నాను. స్క్రోలింగ్ చేయకుండా అలాగే చూస్తున్నాను అన్నట్లుగా మెహ్రీన్ ఈ ఫోటోకు కామెంట్ పెట్టింది. సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మెహ్రీన్ ఈ ఫోటోలతో ఆఫర్లు దక్కించుకో వడం ఖాయం అనిపిస్తుంది.

## కేతిక.. రొమాంటిక్ లుక్



సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించి ఆరంగేట్రమే కుర్రకారు హార్ట్ బీట్‌ని టచ్ చేసిన కేతిక శర్మ పూరి తనయుడు ఆకాష్ సరసన 'రొమాంటిక్' చిత్రంలో నటించింది. డెబ్యూ నటిగా హృదయాల్లో తిష్ట వేసింది ఈ బ్యూటీ. ఆ తర్వాత వరుసగా తెలుగు సినిమాల్లో నటించింది. అయితే డాక్టర్ల కుటుంబం నుంచి వచ్చాను అని చెప్పే కేతిక 'దిల్ తో పాగల్ హై' సినిమా చూశాక నటిని కావాలని అనుకుందిట. తన కలను కూడా నిజం చేసుకుంది. కేతిక సోషల్ మీడియాల్లోను గొప్ప ఫాలోయింగ్ ని సంపాదించుకుంది. తాజాగా కేతిక షేర్ చేసిన ఓ ఫోటోషూట్ అంతర్జాలాన్ని షేక్ చేస్తోంది. అందమైన దేహశిరులను కప్పేందుకు రెండు తేలిక పాటి వస్త్రాలను ధరించింది ఈ బ్యూటీ. వంగ పువ్వు రంగు టాప్ ధరించిన కేతిక, బాటమ్ లో థై స్లిట్ డ్రెస్ ని ధరించింది. ఈ లుక్ లో రొమాంటిగ్గా కనిపిస్తోంది కేతిక. అలా చేతిలో ఒక నవలను పట్టుకున్న కేతిక ఆదమరిచి చదివేస్తుంటే కెమెరా క్లిక్ లు హోరెత్తిం చాయి. కానీ కేతిక భంగిమలకు కుర్రకారు గుండె లయ తప్పి పోతోంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ వైరల్ గా షేర్ అవుతోంది.



yourseesha

## చీర కట్టు.. ఆపై ముక్కెర సొగసు

### వరంగల్ అమ్మాయి

అచ్చ తెలుగు పిల్ల ఈషా రెబ్బా క్రేజ్ సోషల్ మీడియాలో మరో స్థాయిలో ఉంటుంది. కానీ ఆమెకి టాలీవుడ్ లో ఆఫర్స్ మాత్రం అంతంత మాత్రమే. వరంగల్ అమ్మాయి అచ్చ తెలుగు పిల్ల ఈషా రెబ్బా క్రేజ్ సోషల్ మీడియాలో మరో స్థాయిలో ఉంటుంది. కానీ ఆమెకి టాలీవుడ్ లో ఆఫర్స్ మాత్రం అంతంత మాత్రమే. అందం,అభినయం ఉన్నప్పటికీ టాలీవుడ్ దదర్శకులు ఆమెని పట్టించుకో వడం లేదు. ఈషా రెబ్బా టాలీవుడ్ లో తాను చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేస్తోంది. గ్లామర్ గా కనిపించడం మాత్రమే కాదు నటనలో కూడా తనకి తిరుగులేదని నిరూ పించుకుంటోంది. గతంలో ఈషా మీడియం రేంజ్ చిత్రాలు చేసింది. ఇప్పుడు దయ లాంటి వెబ్ సిరీస్ తో హిట్ కొట్టింది. కానీ ఆమె గ్లామర్ కి తగ్గ ఆఫర్స్ అందుకోవడం లో మాత్రం వెనుకబడే ఉంది. సాధారణంగా తెలుగు అమ్మాయిలకు టాలీవుడ్ లో ప్రాధాన్యత దక్కడం కష్టం. కానీ ఈషా రెబ్బా తన ప్రతిభ, గ్లామర్ తో ఈ స్థాయి గుర్తింపు తెచ్చుకుంది అంటే విశేషమే. సాంప్రదాయ చీరకట్టులో కళ్ళు చెదిరేలా అందంతో వెలిగిపోయే ఈషా రెబ్బా.. ట్రెండీగా మోడరన్ డ్రెస్సులో సైతం మెప్పించగలదు. ఈషా షేర్ చేసే పిక్స్ చాలా క్యూట్ గా ఉంటాయి. తాజాగా ఈషా రెబ్బా రెడ్ కలర్ బ్యూటిఫుల్ శారీలో మెరిసింది. చిలిపి చిరునవ్వులతో హృదయాలు దోచుకునే విధంగా ఈషా రెబ్బా మెరిసింది. చీర కట్టులో ఈషా మరింత సొగసుగా కనిపి స్తోంది. ఈషా రెబ్బా అందాన్ని ముక్కు పుడక మరింత పెంచేసింది అని చెప్పొచ్చు. ఈషా రెబ్బాకి నెటిజన్లు బర్త్ డే విషెస్ చెబుతూనే ఆమె బ్యూటిఫుల్ లుక్ ని కూడా ప్రశంసి స్తున్నారు.



ananyapanday

## హీరోయిన్స్ పై షాకింగ్ కామెంట్స్

**బాలీవుడ్‌లో** తక్కువ టైంలోనే స్టార్ క్రేజ్ తెచ్చుకున్న బ్యూటీ అనన్యా పాండే. స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 సినిమాతో తెరంగేట్రం చేసిన అనన్యా సినిమా సినిమాకు.. తన రేంజ్ పెంచుకుంటూ వచ్చింది. సినిమాలు, వెబ్ సీరీస్‌లతో ఆడియన్స్ ను అలరిస్తున్న అనన్యా పాండే సౌత్ ఆడియన్స్ ని మెప్పించేందుకు లైగర్ సినిమాతో వచ్చింది. అయితే ఆ సినిమా ప్రేక్షకులను అలరించడంలో ఫెయిల్ అయ్యింది. అందుకే సౌత్ సినీ ఆఫర్లను పక్కన పెట్టి బాలీవుడ్ మీదే ఫోకస్ చేస్తుంది. హీరోయిన్ గా ఒక మోస్తారుగా కెరీర్ ను కొనసాగిస్తున్న అనన్యా పాండే తన మనసులో ఉన్న మాటను చెప్పడంలో ఎలాంటి మొహమాటం చూపించదు. రీసెంట్ గా ఒక ఇంటర్వ్యూలో కథనాయికల మధ్య స్నేహం గురించి పెద్ద క్లాసే తీసుకుంది అనన్యా. కథానాయికల మధ్య మంచి సత్సంబంధాలు ఉంటాయని. బయట నుంచి చూసే మీకు ఇదంతా ఏమి కనిపించదని అంటుంది అనన్యా పాండే. ఇండస్ట్రీలో హీరోయిన్స్ అంతా కూడా ఒకరిని ఒకరు సపోర్ట్ చేసుకుంటారు. దానికి తానే ప్రత్యక్ష సాక్షిని అందులో భాగంగానే తనకు దీపిక పదుకొనె, భూమి పడ్నేకర్ లాంటి వారితో నటించే అవకాశం దక్కిందని అంటుంది అనన్యా పాండే.